నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023
ADILABAD
పేజీలు PAGES : 8



జన్నారం ప్రజాఆశీర్వాద సభా వేదికపై ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్‌కు మద్దతు తెలుపాలని కోరుతున్న మంత్రి కేటీఆర్



జన్నారం ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం, వేదికపై మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

# ఖానాపూర్‌ను దత్తత తీసుకుంటా..

## జాన్సన్ గెలిస్తే నా సొంత నియోజకవర్గంలా అభివృద్ధి చేస్తా..

- జన్నారంలో ప్రభుత్వ దవాఖాన తప్పకుండా ఏర్పాటు చేస్తాం..
- కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో ఆంక్షలు ఎత్తివేస్తాం.. టూరిజం హబ్‌గా మారుస్తాం..
- కడెం ప్రాజెక్టుకు 12 గేట్లు పెట్టించడం జాన్సన్‌తోనే సాధ్యం..
- రూ.794 కోట్లతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు పూర్తి చేయిస్తాం..
- ప్రగతిని చూసి ఓటేయాలి.. బీఆర్ఎస్ వస్తేనే సంక్షేమ పథకాలు..
- జన్నారం 'ప్రజా ఆశీర్వాద సభ'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

..2, 5లో



జన్నారం సభలో సీఎం కేసీఆర్, ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ కటౌట్‌తో మహిళ దరహాసం

**"ఖానాపూర్ జాన్సన్** నియోజకవర్గమే కాదు.. నేను దత్తత తీసుకోబోయే నియోజకవర్గం కూడా. జాన్సన్‌ను గెలిపించిన వెంటనే కేసీఆర్‌తో మాట్లాడి మీ సమస్యలన్నీ పరిష్కరిస్తా. జన్నారంలో ప్రభుత్వ దవాఖాన, డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాల, బ్రిడ్జిల నిర్మాణం, ఐటీఐకి సొంత భవనం, ఇందన్‌పల్లిలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తాం'' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'ప్రజా ఆశీర్వాద సభ'కు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కవ్వాల్ టైగర్ జోన్‌ను టూరిజం హబ్‌గా మారుస్తామని, కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టులో ఆంక్షలు ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. కడెం ప్రాజెక్టుకు 12 గేట్లు పెట్టించడం జాన్సన్‌తోనే సాధ్యమవుతోందని, బీఆర్ఎస్ వస్తేనే మరెన్నో సంక్షేమ పథకాలు వస్తాయని, అమలవుతాయని పేర్కొన్నారు. *- మంచిర్యాల, నవంబర్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

**2014కు ముందు** కాంగ్రెస్ హయాంలో కరంటు కష్టాలు ఎలా ఉండెనో ఎవరైనా పెద్ద మనుషులను అడిగి తెలుసుకోండి. ఎవరైనా చనిపోతే కరంటోళ్లకు ఫోన్ చేసి శవయాత్ర ప్రారంభమైంది.. దహన కార్యక్రమాలు అయ్యాక బాయికాడ స్నానం చేయాలి.. 15 నిమిషాలు కరంటు ఇయ్యండని వేడుకునేది. తెలంగాణ వచ్చాక 24 గంటల కరంటుతో కష్టాలకు చెక్ పడింది.

**కాంగ్రెస్ అధికారంలో** ఉన్నప్పుడు రూ.200 పెన్షన్ ఇవ్వడానికే ఆగమాగం చేసినోళ్లు ఇప్పుడు రూ.4వేల పెన్షన్ ఎలా ఇస్తరు.. అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా.. అధికారంలో ఉన్నప్పుడు చేయనోడు ఇప్పుడు ఎలా చేస్తాడో ఆలోచించాలి.

**కాంగ్రెస్, బీజేపీ నాయకులు** ఎవరైనా రైతుబంధు ఇచ్చారా.. రైతును రాజు చేయాలనే ఆకాంక్షతో పెట్టుబడి సాయం కింద 70 లక్షల మందికి రూ.73 వేల కోట్లు కేసీఆర్ ప్రభుత్వం వేసి అండగా నిలిచింది.

**1956లో ఆంధ్ర, తెలంగాణను** కలిపింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా.. 1968లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 370 మంది తెలంగాణ బిడ్డలను కాల్చి చంపిందని, 11 మంది ఎంపీలను తెలంగాణ ప్రజలు గెలిపిస్తే వారిని కాంగ్రెస్ పార్టీలో కలుపుకొని 1971లో మళ్లీ తెలంగాణను పాతాళానికి తొక్కింది హస్తం పార్టీ కాదా ఆలోచించండి. మళ్లీ 2004 నుంచి 2014 వరకు అరిగోస పెట్టి వందల మంది చావడానికి కాంగ్రెస్ కారణం కాదా.

*- జన్నారం సభలో మంత్రి కేటీఆర్*